జ్వాల
# దశ
నిజం.. నిర్భయంగా..

WWW.DASHANEWS.COM
గురువారం
22 01 2026
సంపుటి 1 సంచిక 61
పేజీలు : 04
RNI : TGTEL/25/A4195

రిపోర్టర్లకు ఆహ్వానం..
జర్నలిజంలో సత్తా చాటేందుకు
సరైన వేదిక కోసం ఎదురుచూస్తున్నారా? అయితే..
ఉమ్మడి హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాలతో పాటు
GHMC పరిధిలో డివిజన్ల వారీగా విలేకరులకు ఇదే
జ్వాల దశ దినపత్రిక ఆహ్వానం.

అర్హతలు:
- ఫీల్డ్లో తిరిగి వార్తలు సేకరించే సామర్థ్యం
- సమాజ సమస్యలను నేరుగా వెలికి తీసే ధైర్యం
- నిజాన్ని నిర్భయంగా రాయగల నిబద్ధత

అనుభవం ఉన్న వారితో పాటు కొత్తగా
జర్నలిజం రంగంలోకి రావాలనుకునే ఔత్సాహికులకు
అవకాశం ఇవ్వడానికి జ్వాల దశ సిద్ధంగా ఉంది.

రిపోర్టర్గా పనిచేయాలనుకునే అభ్యర్థులు మరిన్ని వివరాల కోసం బ్యూరో ఇంచార్జ్‌ను సంప్రదించవచ్చు. .
(వాట్సాప్‌లో సంప్రదించండి)
7337 54 6647
9848 28 8850
జ్వాల దశ
నిజం.. నిర్భయంగా..

## వరంగల్ డిప్యూటీ కలెక్టర్ వెంకట్‌రెడ్డి ఇంట్లో ఏసీబీ సోదాలు



**దశ, వరంగల్:**

డిప్యూటీ కలెక్టర్ వెంకట్ రెడ్డి ఇంట్లో ఏసీబీ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో భాగంగా తెలంగాణ వ్యాప్తంగా మొత్తం 10 చోట్ల ఏసీబీ సోదాలు కొనసాగుతున్నాయి. హైదరాబాద్, రంగారెడ్డి, వరంగల్ జిల్లాల్లో ఉన్న ఆయనకు సంబంధించిన ఇళ్లు, కార్యాలయాలు, అనుబంధ ప్రదేశాల్లో ఒకేసారి తనిఖీలు చేపట్టినట్లు సమాచారం. ప్రాథమిక విచారణలో అక్రమంగా వందల కోట్ల రూపాయల ఆస్తులు కూడబెట్టినట్లు ఆరోపణలు ఉన్నాయి. నగదు, కీలక పత్రాలు, స్థిరాస్తుల వివరాలపై అధికారులు సవివరంగా పరిశీలిస్తున్నారు. సోదాలు పూర్తయ్యాక పూర్తి వివరాలను ఏసీబీ వెల్లడించే అవకాశం ఉంది.

## 47 మంది మున్సిపల్ కమిషనర్ల బదిలీ

**దశ, హైదరాబాద్:**

తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం బదిలీలు చేపట్టింది. ఏకంగా 47 మంది మున్సిపల్ కమిషనర్లను బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. తక్షణమే విధుల్లో చేరాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చింది. ప్రభుత్వ ఆదేశాలను పాటించకపోతే క్రమశిక్షణా చర్యలు తప్పవని హెచ్చరించింది. ఎలక్షన్ కమిషన్ నిబంధనల మేరకు సొంత జిల్లాల్లో ఉన్నవారిని, అలాగే ఒకే చోట మూడేళ్లు దాటిన వారిని మార్చేసినట్లు ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి.

## కుక్కలను చంపినందుకు పాలకవర్గంపై కేసు

**దశ, రంగారెడ్డి:**

రంగారెడ్డి జిల్లా యాచారం మండలం గ్రామపంచాయతీ పాలకవర్గం పై స్టే ఎనిమల్ ఫౌండేషన్ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు గ్రామపంచాయతీ సర్పంచ్, వార్డ్ మెంబర్లు,కార్యదర్శులపై కేసు నమోదు అయింది.
ఈ సందర్భంగా ఎస్సై మధు మాట్లాడుతూ స్టే ఎనిమల్ ఫౌండేషన్ సభ్యులు యాచారం గ్రామ పంచాయతీ పాలక వర్గం కలిసి 100 కుక్కలను చంపారు అంటూ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పాలకవర్గం సభ్యులపై కేసులు నమోదు చేసి నట్లు ఎస్ఐ తెలిపారు



# కోకాపేట రికార్డు గల్లంతేనా?

భూములు వేలానికి తెలంగాణ ప్రభుత్వం పచ్చజెండా.

5 వేల కోట్ల కోసం 42 ఎకరాల భూమి అమ్మకం.

భూములు వేలం వేసిన ప్రతిసారి రికార్డు ధరలు .



**దశ, హైదరాబాద్:**

హైదరాబాద్‌లో మరోసారి భూములు వేలం వేయడానికి తెలంగాణ ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. మూసాపేట, బంజారాహిల్స్, కొండాపూర్‌లో మొత్తం 42 ఎకరాలను వేలం వేయాలని ప్రభుత్వం యోచిస్తోంది. దీని ద్వారా సుమారు రూ. 5 వేల కోట్లు సేకరించాలని టార్గెట్‌గా పెట్టుకుంది. దీనికి సంబంధించి హెచ్ఎండీఏ ఇప్పటికే కసరత్తు ప్రారంభించింది. అయితే గతంలో హైదరాబాద్‌లో జరిగిన భూముల వేలాల్లో రికార్డు ధరలు పలికాయి. దీంతో ఈసారి కూడా భారీ స్పందన వస్తుందని ప్రభుత్వం భావిస్తోంది. మొత్తం 42 ఎకరాల భూమి వేలం వేయాలని నిర్ణయించింది. దీని ద్వారా దాదాపు రూ. 5 వేల కోట్లు సేకరించాలని టార్గెట్‌గా పెట్టుకుంది. కాగా, భాగ్యనగరంలో భూములు వేలం వేసిన ప్రతిసారి రికార్డు ధరలు పలుకుతున్నాయి. ఇటీవల కోకాపేటలో

..మిగతా 4వ పేజీలో →



## దావోస్‌లో సీఎం, చిరు

**దశ, హైదరాబాద్:** అంతర్జాతీయ వేదికపై అరుదైన దృశ్యం చోటు చేసుకుంది. స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో జరుగుతున్న వరల్డ్ ఎకనామిక్ ఫోరం 2026 సదస్సులో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డితో పాటు మెగాస్టార్ చిరంజీవి పాల్గొన్నారు. ఆ దేశంలోనే జ్యూరిక్‌లో చిరు ఉన్నారని తెలుసుకున్న సీఎం రేవంత్ ఆయన్ను స్వయంగా సదస్సుకు రావాలని ఆహ్వానించారు. దీంతో మెగాస్టార్ హాజరయ్యారు. వేదికపై తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్‌ను ఆయన వీక్షించారు. ప్రపంచ వేదికపై తెలంగాణ దృక్పథాన్ని, విజన్‌ను ఈ డాక్యుమెంట్ ఆవిష్కరించింది.ఈ సందర్భంగా మెగాస్టార్ చిరంజీవితో రేవంత్ సరదాగా ముచ్చటించారు. సంక్రాంతికి రిలీజైన 'మన శంకరవరప్రసాద్ గారు' మూవీని... తన ఫ్యామిలీ మెంబర్స్, మనవళ్లతో కలిసి ఎంజాయ్ చేసినట్లు వివరించారు. సినిమా హిట్ కావడంపై చిరంజీవికి అభినందనలు తెలిపారు.చిరు తన ఫ్యామిలీతో కలిసి స్విట్జర్లాండ్ విహార యాత్రకు వెళ్లారు. ఇదే సమయంలో దావోస్‌లో ప్రపంచ ఆర్థిక సదస్సు జరుగుతుండడంతో సీఎం రేవంత్ అక్కడకు వెళ్లారు. చిరు సైతం అక్కడే ఉన్నారని తెలిసి వారిని స్వయంగా ఆహ్వానించారు. ప్రస్తుతం ఇద్దరూ కలిసి ఉన్న ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. 'ఇది గ్రేట్ మీట్' అంటూ నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు. మరోవైపు, అంతర్జాతీయ ప్రముఖ కంపెనీల పెట్టుబడుల సాధనే లక్ష్యంగా తెలుగు రాష్ట్రాల సీఎంలు దావోస్ సదస్సుకు వెళ్లారు.

## ముందే కాసిన మామిడి...

**దశ, రంగారెడ్డి:** వేసవికాలం ప్రారంభం కాకముందే మామిడి పండ్లు బాటసింగారం ఫ్రూట్ మార్కెట్లోకి చేరుకుంటున్నాయి,ఫిబ్రవరి చివరివారం లేదా మార్చి మొదటి వారంలో కొద్దికొద్దిగా రావాల్సిన మామిడి పళ్ళు జనవరి చివరి వారంలోని మార్కెట్లోకి వచ్చాయి ముందటి సంవత్సరాల కంటే ఈసారి కొద్దిగా ముందుగా వచ్చాయని ఫ్రూట్ మార్కెట్ సెక్రటరీ శ్రీనివాస్ తెలిపారు. ప్రస్తుతం ఇప్పుడు 50 నుంచి 60 క్వింటాళ్ల మామిడి మార్కెట్ కు వస్తుందని మార్చి తర్వాత భారీగా మామిడి పళ్ళు వచ్చే అవకాశం ఉందన్నారు. ప్రస్తుతం ఈరోజు ఉన్న మార్కెట్ ప్రకారం మామిడి కిలోకి 25 నుంచి 70 రూపాయలు పలుకుతుందని రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని అతిపెద్ద ఫ్రూట్ మార్కెట్ అయిన బాటసింగారంలో అన్ని రకాల ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు..

## బెట్టింగ్ అప్పులతో యువకుడి ఆత్మహత్య

పెట్టిన పెట్టుబడి తిరిగి రాకపోగా, అప్పులు తీర్చాలనే ఒత్తిడి.

మీర్‌పేట్‌లో ఘటన.

దశ, హైదరాబాద్ : ఆన్‌లైన్ గేమ్స్, బెట్టింగ్‌ల వ్యసనానికి అలవాటుపడి ఓ యువకుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటన హైదరాబాద్‌లోని మీర్‌పేట్‌లో జరిగింది. యువత జీవితాలను ఎలా ఛిన్నాభిన్నం చేస్తుందో చెప్పడానికి మీర్‌పేట్‌లో జరిగిన ఈ ఘటనే నిదర్శనం. లక్షలాది రూపాయలు పోగొట్టుకుని, అప్పుల ఊబిలో కూరుకుపోయిన ఓ యువకుడు ప్రాణాలు తీసుకోవడం స్థానికంగా తీవ్ర విషాదాన్ని నింపింది. ఈ ఘటనపై మీర్‌పేట్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఘటన వివరాలిలా..

పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కర్నూలు జిల్లాకు చెందిన లక్ష్మీకాంత్(22) అనే యువకుడు బతుకుదెరువు కోసం హైదరాబాద్ వచ్చి మీర్‌పేట్ పరిధిలో నివసిస్తున్నాడు. లక్ష్మీకాంత్.. ఏడాది కాలంగా ఆన్‌లైన్ గేమ్స్, బెట్టింగ్‌లకు బానిసయ్యాడు. ఈ క్రమంలో తన వద్ద ఉన్న డబ్బుతో పాటు ఇతరుల వద్ద అప్పులు చేసి మరీ లక్షలాది రూపాయలు బెట్టింగ్‌లో పోగొట్టుకున్నాడు. పెట్టిన పెట్టుబడి తిరిగి రాకపోగా, అప్పులు తీర్చాలనే ఒత్తిడి పెరగడంతో లక్ష్మీకాంత్ కొద్దిరోజులుగా మానసిక ఆందోళనకు గురయ్యాడు. బుధవారం ఉదయం స్నానం చేస్తానని చెప్పి బాత్‌రూమ్‌లోకి వెళ్లాడు. ఎంతసేపటికీ బయటకు రాకపోవడంతో అనుమానం వచ్చిన కుటుంబ సభ్యులు తలుపులు బద్దలుకొట్టి లోపలికి వెళ్లారు. అక్కడ ఉన్న ఇనుప రాడ్‌కు ఉరివేసుకుని లక్ష్మీకాంత్ విగతజీవిగా కనిపించాడు.



సమాచారం అందుకున్న మీర్‌పేట్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. లక్ష్మీకాంత్ మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్న పోలీసులు.. అతను ఏయే యాప్‌లలో బెట్టింగ్ ఆడాడు? ఎవరెవరి వద్ద అప్పులు చేశాడు? అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు. ఆన్‌లైన్ బెట్టింగ్‌లు ప్రారంభంలో లాభాలు కనిపిస్తున్నట్లు భ్రమ కలిగిస్తాయని, కానీ చివరకు సర్వస్వం కోల్పోయేలా చేస్తాయని పోలీసులు తెలిపారు. సులభంగా డబ్బు సంపాదించవచ్చని ఆశ చూపే ఏ ఆన్‌లైన్ గేమ్‌నూ నమ్మవద్దని విజ్ఞప్తి చేశారు. ఏదైనా సమస్య ఉంటే కుటుంబ సభ్యులతో పంచుకోవాలని లేదా కౌన్సెలింగ్ తీసుకోవాలని.. సూసైడ్ అనేది దేనికీ పరిష్కారం కాదని పోలీసులు సూచించారు.

## రేషన్ కార్డుల టెండర్ పిటిషన్ కొట్టివేత

**దశ, హైదరాబాద్:**

తెలంగాణ రేషన్ కార్డుల టెండర్ ప్రక్రియలో న్యాయ సమీక్ష పరిమితమని హైకోర్టు స్పష్టం చేసింది. క్యూఆర్ కోడ్‌తో కూడిన రేషన్ కార్డుల తయారీకి సంబంధించి సాంకేతిక బిడ్‌ను తిరస్కరించడాన్ని సవాల్ చేస్తూ రోస్మెర్టా టెక్నాలజీస్ లిమిటెడ్ దాఖలు చేసిన పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసింది. సాంకేతిక అర్హత లేకపోవడంతోనే బిడ్‌ను తిరస్కరించినట్లు ప్రభుత్వ న్యాయవాది తెలిపారు. టెండర్ ఖరారులో పక్షపాతం చూపినట్లు ఆధారాలు లేవని, సాంకేతిక టెండర్ వ్యవహారాల్లో న్యాయ సమీక్ష అధికారం పరిమితమని సుప్రీంకోర్టు తీర్పుల నేపథ్యంలో జోక్యం చేసుకోలేమని కోర్టు పేర్కొంది.



ఇబ్రహీంపట్నం

## బీఆర్ఎస్ దూకుడు... కాంగ్రెస్ బేజారు!

బి ఆర్ ఎస్ అభ్యర్థులు ఫైనల్ – ప్రచారం స్టార్ట్

టికెట్లపై కాంగ్రెస్‌లో అసంతృప్తి జ్వాలలు.

24 వార్డుల్లో కాంగ్రెస్ లో మైనార్టీలకు నిరాశ..?

ఇబ్రహీంపట్నంలో మున్సిపల్ ఎన్నికల సమరం..




ఇబ్రహీంపట్నం మున్సిపల్ పోరులో బిఆర్ఎస్ వ్యూహాత్మక ప్రచారంతో దూసుకుపోతుండగా, కాంగ్రెస్ అంతర్గత విభేదాలు, టికెట్ల గందరగోళంలో చిక్కుకుంది. 24 వార్డుల్లో ఒక్క మైనార్టీకి కూడా అవకాశం ఇవ్వకపోవడం, సీనియర్ నేత ముద్దు కరుణాకర్ రెడ్డి అసంతృప్తి హస్తం పార్టీకి ఇబ్బందిగా మారాయి. ఇదే తరుణంలో, రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో జరిగిన అభివృద్ధిపై మంచిరెడ్డి ప్రశాంత్ రెడ్డి విసిరిన 'వర్క్ ఆర్డర్' సవాల్ రాజకీయంగా సెగలు పుట్టిస్తోంది.

వర్క్ ఆర్డర్ ఎక్కడ?

కాంగ్రెస్ వైఫల్యాలపై మంచిరెడ్డి ప్రశాంత్ రెడ్డి నిప్పులు!

4

## సరూర్ నగర్ చెరువును బ్రహ్మాండంగా అభివృద్ధి చేస్తాం: హైడ్రా రంగనాథ్



**దశ, హైడ్రాబాద్ :** సీఎం ఆదేశాలతో సరూర్ నగర్ చెరువును పునరుద్ధరణ చేసి అభివృద్ధి చేసేందుకు పరిశీలించమని హైడ్రా కమీషనర్ రంగనాథ్ అన్నారు.సరూర్ నగర్ మినీ ట్యాంక్ బండ్ ను ప్రభుత్వ అనుమతులతో హైడ్రా టెక్ అవర్ చేసినట్లు తెలిపారు.మార్చ్ వరకు పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తామని చెప్పారు.చెరువు సుమారు 150 ఎకరాలలో ఉండగా ప్రస్తుతం 90 ఎకరాలలో ఉందని గతంలో జరిగిన నిర్మాణాల జోలికి వెళ్లకుండా 90 ఎకరాలను అభివృద్ధి చేస్తామని చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు.చెరువులోకి ముగ్గురు నీరు రాకుండా చర్యలు తీసుకుంటామని, చెరువులో రెండు ఎస్టీపిలు ఉన్నాయని వాటిని మరింత క్యాపాసిటీ పెంచుతామని అన్నారు.పక్కనే పార్క్ కూడా ఉందని దాన్ని కూడా అభివృద్ధి చేస్తామని అన్నారు.చెరువులో ఇప్పటికే చాలా సిల్ట్ పేరుకు పోయి స్థానికంగా గ్రౌండ్ వాటర్ పెరగకుండా కారణం అవుతుందని సిల్ట్ పూర్తిగా తొలగించి ట్రీట్మెంట్ అయ్యి గ్రౌండ్ వాటర్ పెరిగే విధంగా చర్యలు తీసుకుంటామని చెప్పారు.చెరువులను హైడ్రా స్టాండర్డ్ గా ఎలా డౌలప్ చేస్తుందో అదే విధంగా సరూర్ నగర్ చెరువును డౌలఫ్ చేస్తామని తెలిపారు.

## జీతభత్యం తీసుకుంటూ ఫామ్ హౌస్ లో కేసీఆర్

**మున్సిపల్ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలుపొందకపోతే ఏ సవాల్ కైనా సిద్ధం: కేటీఆర్ కు సవాల్ విసిరిన కోమటిరెడ్డి**



**దశ, శామీర్ పేట:** రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలుపొందడం ఖాయమని లేకపోతే ఏ సవాల్ కైనా సిద్ధమని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు.మేడ్చల్ జిల్లా శామీర్ పేట్ లోని అలియాబాద్ చౌరస్తాలోని ఓ ప్రైవేటు వేడుక మందిరంలో జిల్లా అధ్యక్షులు వజ్రేష్ యాదవ్ అధ్వర్యంలో మున్సిపాలిటీల ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావులు ముందు ఇంట్లో పంచాయతీ తేల్చుకోవాలని సూచించారు. పదేళ్ల దొర పాలనలో విసుగు చెంది రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని గెలిపించారని అన్నారు. కేసీఆర్ కూతురు కవిత కాళేశ్వరం దొంగ హరీశ్ రావు అని అన్నారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉండి తన ఫామ్ హౌస్ కు నాలుగు దిక్కుల నుంచి వేయి కోట్ల రూపాయలతో రోడ్లు వేయించుకున్నారని అన్నారు. భారాస అసెంబ్లీ సిట్టింగ్ స్థానాల్లో ప్రజలు కాంగ్రెస్ ను గెలిపించారని అన్నారు. పదేళ్లు ముఖ్యమంత్రిగా చేసి ఒక ఎంపీ స్థానాన్ని కూడా గెలుపొందించుకోలేదని ఎద్దేవా చేశారు. సర్పంచ్లు భారాస నుంచి గెలిచారని అసత్య ప్రచారం చేస్తున్నారని అన్నారు. కేసీఆర్ జీతభత్యం తీసుకుంటూ ఫామ్ హౌస్ లో పడకుంటున్నాడని అన్నారు. మల్కాజిగిరి పార్లమెంటు ఇంచార్జీగా మూడు మున్సిపాలిటీలలో పార్టీ గెలుపు కోసం కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికార ప్రతినిధి హరివర్ధన్ రెడ్డి, ఆయా మున్సిపాలిటీ ఇంచార్జీలు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ దూకుడు... కాంగ్రెస్ బేజారు!

**ఇబ్రహీంపట్నంలో మున్సిపల్ ఎన్నికల సమరం..**

**దశ, రంగారెడ్డి:** ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ పరిధిలో రాబోయే మున్సిపల్ ఎన్నికలు రాజకీయంగా కీలక మలుపు తిరుగుతున్నాయి. టిఆర్ఎస్ పార్టీ ముందస్తు వ్యూహంతో అభ్యర్థులను ఖరారు చేసి గెలుపు లక్ష్యంగా దూసుకుపోతుండగా, అధికార కాంగ్రెస్ పార్టీ మాత్రం టికెట్ల పంపిణీలో తీవ్ర గందరగోళంతో అంతర్గత కల్లోలంలో చిక్కుకుంది. టిఆర్ఎస్ పార్టీ బూత్ స్థాయి నుంచే ప్రచారాన్ని ప్రారంభించి, అభ్యర్థులను ప్రజల్లోకి తీసుకెళ్లే పనిలో వేగం పెంచింది. ఇదే సమయంలో కాంగ్రెస్ పార్టీ మాత్రం పార్టీ కోసం మొదటి నుంచి పనిచేసిన నాయకులను పక్కన పెట్టిందన్న ఆరోపణలతో విమర్శల పాలవుతోంది. కాగా మొత్తం 24 వార్డులలో కాంగ్రెస్ పార్టీ నుంచి ఒక్క ముస్లిం మైనార్టీ అభ్యర్థికీ టికెట్ దక్కే పరిస్థితి లేకపోవడం రా జకీయంగా తీవ్ర చర్చకు దారి తీస్తోంది. ఈ పరిణామం మైనార్టీ వర్గాల్లో కాంగ్రెస్‌పై అసంతృప్తిని పెంచుతుండగా, టిఆర్ఎస్‌కు స్పష్టమైన లాభంగా మారుతోందని రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. ఇదిలా ఉండగా శేరిగూడెంకు చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ముద్దు కరుణాకర్ రెడ్డికి టికెట్ దక్కడం లేదన్న సంకేతాలు రావడంతో ఆయన బహిరంగ ప్రకటనలు చేయడం కాంగ్రెస్ పరిస్థితిని మరింత బలహీనంగా మారుస్తోంది. అధికారంలో లేని సమయంలో పార్టీ కోసం పోటీ చేసిన నాయకులకు న్యాయం జరగడం లేదన్న వ్యాఖ్యలు పార్టీ అంతర్గత పరిస్థితిని బయటపెడుతున్నాయి.








# వర్క్ ఆర్డర్ ఎక్కడ?

**ఒక్క పనికైనా ప్రభుత్వం నుంచి వచ్చిన ప్రాసీడింగ్ ఆర్డర్ లేదా వర్క్ ఆర్డర్ ప్రజలకు చూపించాలి : బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ రెడ్డి.**

అభివృద్ధి అంశంలో బిఆర్ఎస్ పార్టీ అధికార కాంగ్రెస్‌పై ఎదురుదాడికి దిగింది. గతంలో 15 ఏళ్ల పాటు ఎమ్మెల్యేగా పనిచేసిన మంచిరెడ్డి కిషన్ రెడ్డి చేసిన అభివృద్ధి పనులను, ప్రస్తుతం ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి తన ఖాతాలో వేసుకుంటున్నారని బిఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ రెడ్డి ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తయినా, వాస్తవ అభివృద్ధి కనిపించడం లేదని విమర్శిస్తున్నారు. కనీసం ఒక్క పనికైనా ప్రభుత్వం నుంచి వచ్చిన ప్రాసీడింగ్ ఆర్డర్ లేదా వర్క్ ఆర్డర్ ప్రజలకు చూపించాలని సవాల్ విసురారు. కాంగ్రెస్‌లోని టికెట్ల గందరగోళం, అసంతృప్త స్వరాలు, మైనార్టీ వర్గాల నిరాశ అన్నీ కలిసి ఇబ్రహీంపట్నంలో టిఆర్ఎస్ పార్టీకి బలమైన గాలిని సృష్టిస్తున్నాయి. పూర్తి వ్యూహంతో ముందుకు వెళ్తున్న టిఆర్ఎస్ ఈ ఎన్నికల్లో ఆధిపత్యం సాధించే దిశగా సాగుతోందని రాజకీయ పరిశీలకులు అంచనా వేస్తున్నారు.

# నాగ్‌పూర్‌లో భారత్ శుభారంభం




భారత్ న్యూజిలాండ్ మధ్య జరిగిన తొలి టీ20లో టీమిండియా విజయం సాధించింది. 239 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన న్యూజిలాండ్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 190 పరుగులు చేసింది. దాంతో భారత్ 48 పరుగుల తేడాతో విజయం సాధించింది. డెవాన్ కాన్వే, రచిన్ రవీంద్ర వెంటవెంటనే అవుటవ్వడంతో ఒక్క పరుగకే రెండు వికెట్లు కోల్పోయిన న్యూజిలాండ్ జట్టును గ్లెన్ ఫిలిప్స్ గెలుపు దిశగా ముందుకు తీసుకెళ్లాడు. 40 బంతుల్లో 78 పరుగులు చేసిన ఫిలిప్స్ అవుటైన తర్వాత మ్యాచ్ భారత్ వశమైంది. భారీ టార్గెట్ లక్ష్యంతో బరిలోకి న్యూజిలాండ్ జట్టుకు ఆరంభంలోనే భారత బౌలర్లు షాకిచ్చారు. మొదటి రెండు ఓవర్లలోనే రెండు వికెట్లు కోల్పోయిన న్యూజిలాండ్ జట్టులో గ్లెన్ ఫిలిప్స్ గెలుపు ఆశలు రేకెత్తించాడు. అసాధ్యం అనుకున్న టార్గెట్‌ను ఒకానొక దశలో ఛేదిస్తారా? అన్న అనుమానం వచ్చింది. భారత బౌలర్లు చాకచక్యంగా బంతులు వేయడంతో న్యూజిలాండ్‌కు ఓటమి తప్పలేదు.

భారత్ న్యూజిలాండ్ మధ్య జరిగిన తొలి టీ20లో టీమిండియా విజయం సాధించింది. అభిషేక్ శర్మ 84, రింకూ సింగ్ 44 నాటౌట్‌తో భారత్ 20 ఓవర్లలో 238/7 భారీ స్కోర్ నమోదు చేసింది. 2016లో ఇదే గ్రౌండ్‌లో 79 పరుగులకే ఆలౌట్ అయిన భారత్.. అదే న్యూజిలాండ్‌ను చిత్తు చేసి రివేంజ్ తీర్చుకుంది. భారత్ ఇచ్చిన 239 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన న్యూజిలాండ్ కేవలం ఒక్క పరుగుకే రెండు వికెట్లు కోల్పోయింది. ఓపెనర్ డెవాన్ కాన్వే డకౌట్ అవ్వగా, రచిన్ రవీంద్ర ఒక్క పరుగు చేసి వికెట్ కోల్పోయాడు. ఆ సమయంలో క్రీజులోకి వచ్చిన గ్లెన్ ఫిలిప్స్ మరో వికెట్ పడకుండా జాగ్రత్త పడి పవర్ ప్లే ముగిసే సమయానికి ఆరు ఓవర్లలో 50 పరుగులు వచ్చేలా చేశాడు.

హాఫ్ సెంచరీ తర్వాత స్పీడు పెంచిన గ్లెన్ ఫిలిప్స్ టీమిండియా బౌలర్ల భరతం పట్టాడు. 40 బంతులు ఆడిన ఫిలిప్స్ నాలుగు ఫోర్లు, 6 సిక్సర్లతో 78 పరుగులు చేసి భారీ సిక్సర్‌కి ప్రయత్నించి బౌండరీ వద్ద దొరికిపోయాడు. ఫిలిప్స్ అవుటైన వెంటనే 24 బంతుల్లో 39 పరుగులు చేసిన మార్క్ ఛాప్‌మన్ కూడా వికెట్ కోల్పోయాడు. దాంతో న్యూజిలాండ్ గెలుపు ఆశలు సన్నగిల్లాయి. ఈ ఇద్దరూ 42 బంతుల్లో 79 పరుగుల భారీ భాగస్వామ్యం నెలకొల్పారు.

ఫిలిప్స్, ఛాప్‌మన్ అవుటైన తర్వాత మిగతా బ్యాటర్లు పెద్దగా రాణించలేకపోయారు. డారిల్ మిచెల్ 18 బంతుల్లో 28 పరుగులు చేయగా, కెప్టెన్ శాన్‌ట్నర్ 13 బంతుల్లో 20 రన్స్ చేశాడు. ఆఖరి ఓవర్‌లో శివమ్ దుబే డారిల్ మిచెల్, క్రిస్టియన్ క్లార్క్‌ను వరుస బంతుల్లో అవుట్ చేశాడు. దాంతో నిర్ణీత 20 ఓవర్లలో న్యూజిలాండ్ జట్టు 7 వికెట్ల నష్టానికి 190 పరుగులు చేసింది. దాంతో భారత్ 48 పరుగుల తేడాతో విజయం సాధించి ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో 1-0తో ఆధిక్యంలో నిలిచింది. భారత్ తరఫున వరుణ్ చక్రవర్తి, శివమ్ దుబే చెరో రెండు వికెట్లు పడగొట్టారు.

## ఖననం చేసిన మృతదేహం తల మాయం

**ఇచ్చోడ:** ఏడాది క్రితం పాతిపెట్టిన మృతదేహాన్ని గుర్తు తెలియని వ్యక్తులు మూడు రోజుల క్రితం బయటకు తీసి తలభాగం అపహరించుకుపోయారు. ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలంలో ఈ ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. మండలంలోని ఇస్లాంనగర్ గ్రామానికి చెందిన లాండ్గె వెంకట్ (19) 2024, నవంబర్ 19న వ్యవసాయ పనులు చేస్తూ ప్రమాదవశాత్తు బావిలో పడి మృతి చెందాడు. కుటుంబ సభ్యులు అతని మృతదేహానికి తమ పొలంలోనే అంత్యక్రియలు నిర్వహించారు. అయితే పాతిపెట్టిన మృతదేహాన్ని గుర్తు తెలియని వ్యక్తులు ఇటీవల వెలికి తీశారు. ఆ ప్రాంతంలో గుంత తీసి ఉండటాన్ని మంగళవారం గుర్తించిన మృతుడి సోదరుడు దీపక్ పోలీసులకు సమాచారం అందించాడు. మృతదేహంలో తల భాగాన్ని వారు ఎత్తుకెళ్లినట్లు తెలుస్తోంది. గత ఆదివారం పుష్య అమావాస్య కావడంతో.. తల భాగాన్ని తీసుకెళ్లి ఉండవచ్చనే చర్చ సాగుతోంది. దీనిపై ఎస్‌హెచ్‌వో బండారి రాజును వివరణ కోరగా.. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## మీసేవ కేంద్రాలపై ఫిర్యాదులు

**యాదాద్రి:** ధరణి, భూభారతి పోర్టల్ల ద్వారా జరిగిన రిజిస్ట్రేషన్ అక్రమాల్లో మీసేవ కేంద్రాలు, ఇంటర్‌నెట్ కేంద్రాల నిర్వాహకుల పాత్రపై విచారణ జరుగుతోంది. యాదగిరిగుట్ట కేంద్రంగా జరిగిన ఈ అక్రమాల కేసులో పలువురు మీసేవ కేంద్రాల నిర్వాహకులపై ఉన్నతాధికారులకు ఫిర్యాదులు అందాయి. యాదాద్రి జిల్లా వలిగొండ మీసేవ కేంద్రం నిర్వాహకుడిపై రెండు రోజుల క్రితం వర్కట్‌పల్లికి చెందిన సిర్పంగి స్వామి కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. వలిగొండలో మీసేవ నడుపుతున్న బలికే రాకేష్ భూభారతి అక్రమాల కేసులో పోలీస్ కేసు నమోదై అరెస్టు అయ్యారు. అయితే తహసీల్దార్ కార్యాలయంలోని అధికారులు సహకరించడం వల్లే మోసం జరిగిందని ఫిర్యాదుదారు పేర్కొన్నారు. తహసీల్దార్ కార్యాలయంలోని కంప్యూటర్ ఆపరేటర్లు, ఇతర ప్రైవేట్ సిబ్బంది, మీసేవ కేంద్రాల నిర్వాహకుల మధ్య సహకారం కొనసాగినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే మీసేవ, డాక్యుమెంట్ రైటర్లు, ఇంటర్‌నెట్ కేంద్రాల నిర్వాహకులపై ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి.



## జిల్లా ఇంచార్జ్ మంత్రిని కలిసిన దౌల్తాబాద్ మండల నాయకులు

**దశ, దౌల్తాబాద్:** సిద్దిపేట జిల్లా దౌల్తాబాద్ మండల పరిధిలోని పలు గ్రామాలకు అవసరమైన అభివృద్ధి నిధుల కేటాయింపులపై జిల్లా ఇంచార్జ్ మంత్రివర్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి గారిని హైదరాబాద్ సోమాజిగూడలో మండల నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. గ్రామాల్లో మౌలిక వసతులు, అభివృద్ధి పనుల కోసం తగిన నిధులు మంజూరు చేయాలని ఈ సందర్భంగా మంత్రిని కోరారు. సానుకూలంగా స్పందించిన మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల సమగ్ర అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. మండల పరిధిలోని అన్ని గ్రామాల అభివృద్ధి కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని, అవసరమైన మేరకు నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని అభివృద్ధి పనులను వేగవంతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పడాల రాములు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మద్దెల స్వామి, మాచిన్‌పల్లి సర్పంచ్ నాగరాజు, టీపీసీసీ సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి గణేష్ పంచమి తదితరులున్నారు.

# కోకాపేట రికార్డు గల్లంతేనా?

**మొదటి పేజీ తరువాయి**

ఎకరం రూ. 151 కోట్లు పలికింది. అంతకుముందు రాయదుర్గంలో జరిగిన వేలంలో ఎకరం ఏకంగా రూ. 177 కోట్లు పలికి రికార్డు సృష్టించింది. ఈ తరుణంలో త్వరలో జరగబోయే వేలంలో ఎకరం ఎంత పలుకుతుంది అనేది ఆసక్తిగా మారింది.మూసాపేటలో 14 ఎకరాలు, బంజారాహిల్స్‌లో 8.37 ఎకరాలు, కొండాపూర్‌లో 20 ఎకరాల వేలం వేయడానికి హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ (హెచ్ఎండీఏ) కసరత్తు చేస్తోంది. దాదాపు రెండు నెలల క్రితం కోకాపేటలో భూములు వేలం వేసినప్పుడే.. మూసాపేటలో భూములను కూడా విక్రయించాలనిలని ప్రభుత్వం భావించింది. అయితే భూములు వేలం వేయొద్దంటూ స్థానికులు, ప్రజాప్రతినిధుల నుంచి వ్యతిరేకత రావడం వల్ల.. ప్రభుత్వం వెనక్కి తగ్గింది. కాగా, ఆ భూములు అన్యాక్రాంతం అవుతున్నాయని, రాత్రికి రాత్రే నిర్మాణాలు చేపడుతున్నారని అధికారులు ప్రభుత్వానికి నివేదిక ఇవ్వడంతో మరోసారి ఈ భూముల వేలం మరోసారి తెరపైకి వచ్చింది. ఆ నివేదికను పరిశీలించిన ప్రభుత్వం.. స్థానిక ప్రజాప్రతినిధులతో చర్చలు జరిపి భూములను వేలం వేసేందుకు ఆమోదం తెలిపింది.బంజారా హిల్స్‌లోనూ ఇదే పరిస్థితి నెలకొంది. సుమారు 15 ఎకరాల వరకు ఉన్న భూమి.. చాలా వరకు కబ్జాకు గురైంది. ప్రభుత్వ స్థలంలోకి నిర్మాణాలు చొచ్చుకొచ్చాయి. దీంతో కొండ ప్రాంతాన్ని పక్కకు పెట్టి.. 8.37 ఎకరాలను విక్రయించాలని ప్రభుత్వం భావించింది. కొండాపూర్‌లో 20 ఎకరాలు, మూసాపేటలోని 14 ఎకరాలు కలిపి మొత్తం 42 ఎకరాలను ఆన్‌లైన్‌లో వేలం వేసేందుకు హెచ్ఎండీఏ కసరత్తు చేస్తోంది.మరోవైపు, హైదరాబాద్ ప్రపంచస్థాయి నగరంగా అభివృద్ధి చెందుతోంది. భారత్‌లోని టాప్ నగరాలతో పోటీ పడుతూ అత్యంత నివాసయోగ్యమైన ప్రాంతంగా గుర్తింపు పొందుతోంది. మౌలిక సదుపాయాలు, మానవవనరులు పుష్కలంగా ఉండటంతో.. ప్రపంచ ప్రసిద్ధి గాంచిన సంస్థలు హైదరాబాద్‌లో తమ కార్యాలయాలను ప్రారంభించడానికి ఆసక్తి చూపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో భారీ నిర్మాణ ప్రాజెక్టులు చేపట్టాలనుకునే సంస్థలకు భూములు దొరకడం కష్టంగా మారింది. ప్రైవేటు స్థలాలు వివిధ ప్రాంతాల్లో ఉన్నా.. విక్రయించడానికి యజమానులు ముందుకు రావడం లేదు. ఈ నేపథ్యంలోగతంలో టీజీఐఐసీ, హెచ్ఎండీఏలు వేలం వేసిన భూములకు మంచి రెస్పాన్స్ వచ్చింది. మూసాపేట, బంజారాహిల్స్, కొండాపూర్‌లో కూడా అలాంటి రెస్పాన్స్ వచ్చి.. రూ. 5 వేల కోట్ల టార్గెట్ చేరుకుంటామని ప్రభుత్వం భావిస్తోంది.

Printed and Published by B. Kalpana on behalf of Kalpana Publications.
Printed & Published at Flat No. 101, Sri Heights Apartment, Shilpi Colony, Pasumamula Road, Pedda Amberpet, Rangareddy- 50105. Editor: B. KALPANA, RNI Reg No. TGTEL/25/A4195.